# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 13-02-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలకు ప్రాధాన్యతనిస్తున్నామని పేర్కొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

2. **ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్**

3. **రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణకు బహుముఖ ప్రణాళికలను అమలు చేస్తున్నామని వెల్లడించిన హోం మంత్రి వి అనిత**

4. **ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని 'జాతీయ మహిళా దినోత్సవం'గా ఈ రోజు నిర్వహిస్తున్నారు.**

==========================

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలకు ప్రాధాన్యతనిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ముఖ్యమంత్రి ఈరోజు ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, సామాజిక పింఛన్ల పంపిణీలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో ఏసీ బస్సులను ప్రవేశపెట్టనున్నామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 37 సెకన్లు

-------------------------

ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తెలిపారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయ గిరి ప్రదక్షిణ రహదారి మార్గాన్ని దృశ్య మాధ్యమం విధానంలో గుంటూరు జిల్లా మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ రోజు ప్రారంభించారు. అనంతరం ఉ పముఖ్యమంత్రి మాట్లాడుతూ, నాగరికతకు ఆలయాలు చిహ్నాలని పేర్కొన్నారు గిరి ప్రదక్షిణ ప్రాంతాన్ని 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఈ మార్గంలో పచ్చదనం పెంపొందించేలా మొక్కలను ఏర్పాటు చేయనున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొంటూ,

వాయిస్ 35 సెకన్లు

-------------------------

రాష్ట్ర శాసనసభ  సమావేశాలు మూడో రోజు జరుగుతున్నాయి. సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు  ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో కల్తీ మద్యం నియంత్రణకు చర్యలు తీస్కుంటున్నామన్నారు. ఇందుకు సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు.  మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని  చెప్పారు. .  ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రానికి  తీసుకొచ్చిన అక్రమ మద్యంపై 31వేల 081 కేసులు నమోదయ్యాయని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలో సైబర్ నేరాల  నియంత్రణకు బహుముఖ ప్రణాళికలను అమలు చేస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభ సమావేశాల్లో  భాగంగా సైబర్ నేరాల నియంత్రణా చర్యలపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.  సైబర్ నేరాల కట్టడికి  పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. అలాగే ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలియజేస్తూ,
‘

వాయిస్  25 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో ఆహార కల్తీ, నాసిరకం పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ తెలిపారు.  శాసనసభ సమావేశాల్లో భాగంగా ఆహార భద్రత చట్టం అమలు, నాసిరక పదార్థాల వినియోగంపై తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఆహార తనిఖీలకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల భర్తీని చేపడతామని తెలిపారు.

వాయిస్ 34 సెకన్లు

---------------------------

ప్రముఖ కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలున సరోజినీ నాయుడు జయంతి  ఈ రోజు ఆమె పుట్టిన రోజైన ఫిబ్రవరి 13న ‘జాతీయ మహిళా దినోత్సవం’గా  నిర్వహిస్తున్నారు. 1879 ఫిబ్రవరి  13 వ తేదీన హైదరాబాద్ లో  బెంగాలీ కుటుంబం ఆమె జన్మించారు. తెలుగు వ్యక్తి ముత్యాల గోవిందరాజులు నాయుడును సరోజిని వివాహం చేసుకున్నారు. మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన  ‘నైటింగేల్ ఆఫ్ ఇండియా’గానూ ప్రసిద్ధిపొందారు. మహిళా సాధికారతకు సరోజినీ నాయుడు చేసిన కృషికి గుర్తుగా ఆమె  సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించడంతోపాటు దేశ భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైన మహిళల  పాత్ర గురించి తెలియజేసేందుకు  జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

---------------------------

శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఈ రోజు  నుంచి ఈ నెల 16 వరకు దేవస్థానం, అటవీశాఖ టోల్‌గేట్ల వద్ద రుసుం మినహాయింపునిస్తున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రివేళల్లోనూ రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉ ంచుకుని అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహా శివరాత్రి రోజున సుమారు 1లక్షా 50 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నామనాకన్నారు. నంద్యాల–

శ్రీశైలం మార్గంలో ఆంధ్ర ఏపీఎస్ఆర్టీసీ తరఫున 1,800 ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు కలిపి మొత్తం 3 వేల బస్సులు ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ఈ రోజు పుష్ప పల్లకీ సేవ జరగనుంది.

---------------------------

రాష్ట్ర చట్ట సభలు ఎలా పనిచేస్తాయి ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి? అనే అంశాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులుకు అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగా సుమారు 200 మంది విద్యార్థులు అమరావతిలోని శాసనసభను సందర్శించి, సభా వ్యవహారాలను ప్రత్యక్షంగా తిలకించారు. శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు విరామం సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్లి వారిని పలకరించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకునేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడిందని విద్యార్థులు తెలియజేశారు.

---------------------------

రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణకు బహుముఖ ప్రణాళికలను అమలు చేస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా సైబర్ నేరాల నియంత్రణా చర్యలపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. సైబర్ నేరాల కట్టడికి పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. అలాగే ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలియజేస్తూ,

‘ వాయిస్ 25 సెకన్లు

---------------------------

చిత్తూరుజిల్లాలో ఈ రోజు జరిగిన రహదారి ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. చిత్తూరు సమీపంలోని ఇరువారం వద్ద కంటైనర్ లారీ పలమనేరు వైపుగా వెళుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి గాయాలవ్వగా, క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. పరిస్థితిపై అధికారులకు ఫోన్‌చేసి సమాచారం తెలుసుకున్నారు. బాధితులకు తక్షణ మెరుగైన వైద్యం సహాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణాలు చేసే సమయంలో గమ్యం చేరే వరకు ప్రయాణికుల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

---------------------------

వస్తు, సేవల పన్ను –జీఎస్టీ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, రిటర్నుల దాఖలు, సమయానికి పన్ను చెల్లింపు వంటి అంశాలను హెటల్ నిర్వాహకులు పాటించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఏ. బాబు సూచించారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్స్ ప్రతినిధులతో రెస్టారెంట్ రంగానికి సంబంధించిన జీఎస్టీ అవగాహన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని స్టేట్ టాక్స్ కార్యాలయంలో నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా టాక్స్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి విక్రయానికి జీఎస్టీ రసీదు ఇవ్వడం, సమగ్ర చెల్లింపుల వ్యవస్థ వినియోగించడం వంటివి అత్యంత ఖచ్చితత్వంతో అమలు చేయాలని సూచించారు.

=====================